జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | శుక్రవారం 19 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 136 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు : సూర్యోదయం: 5:27 । సూర్యాస్తమయం: 6:30, చంద్రోదయం : 9:35 , చంద్రాస్తమయం: 10:33 , పంచాంగం : - తిథి: శుద్ధ పంచమి రా. 10:18 వరకు, తర్వాత శుద్ధ షష్ఠి, నక్షత్రం: ఆశ్లేష మ. 3:34 వరకు, తర్వాత మఖ, యోగం: హర్షణం రా. 8:32 వరకు, తర్వాత వజ్రం, కరణం : బవ ఉ. 11:10 వరకు, తర్వాత బాలవ రా. 10:18 వరకు, తర్వాత కౌలవ

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# రేవంత్ రెడ్డిది తుగ్లక్ పాలన




రైతులను రోడ్లపైకి లాగిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదు కేసీఆర్ పాలనలో రారాజుగా ఉన్న రైతు.. నేడు రేవంత్ రాజ్యంలో రోడ్డున పడ్డాడులి జిల్లాలో 3 లక్షల మంది రైతులకు కేవలం 4 లక్షల యూరియా సంచుల పంపిణీనా?: కలెక్టర్ ప్రకటనపై వేముల ప్రశ్నల వర్షం సొసైటీలపై నెపం నెట్టడం చేతకానితనమే.. అబద్దపు ప్రచారాలు మాని ఎరువులు అందించండి పెంచిన కంప్లెక్స్ ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలి బీజేపీ కేంద్ర, ప్రభుత్వానికి డిమాండ్

ా×జ కి ప్రీమియం చెల్లించక రైతు భీమా పథకం అటకేక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం యూరియా సమస్యలు తీర్చకపోతే ఏ గ్రామ రైతులు ఆ గ్రామానికి కథానాయకులై కాంగ్రెస్ పార్టీ నాయకులను నీలాదీయాలి ప్రభుత్వము ముందు పలు డిమాండ్లను ఉంచిన ఎమ్మెల్యే వేముల ఫోన్ లో డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాము అని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమణ



## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

జిల్లాలోని గర్గుల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూకేజీ తరగతిని ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సంచారజాతుల పిల్లలను పాఠశాలలో చేర్పించి వారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రెండు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హైస్కూల్ , ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. గర్గుల్ పాఠశాలకు చెందిన నలుగురు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న 12 మంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూనే విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక బాధ్యత తీసుకుని చదువుకు ప్రాధాన్యత ఇస్తుండటం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రగతి కోసం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసించేలా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో, సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పి.డి. మధుసూదన్, సీఆర్పీ రాములు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాకే ఆదర్శంగా భూంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల




ప్రీ-ప్రైమరీ తరగతి ప్రారంభం

-- విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల పంపిణీ

అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ గైని శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడమే లక్ష్యం


# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం



చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

క్యాసంపల్లి తండా గ్రామంలో విద్యా ప్రస్థానానికి శ్రీకారం

# రేవంత్ రెడ్డి ది తుగ్లక్ పాలన





**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 18** రైతులను రోడ్లపైకి లాగిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే రైతు ఏడ్చిన రాజ్యం ఎన్నటికీ బాగుపడదు కేసీఆర్ పాలనలో రారాజుగా ఉన్న రైతు.. నేడు రేవంత్ రాజ్యంలో రోడ్డున పడ్డాడులి జిల్లాలో 3 లక్షల మంది రైతులకు కేవలం 4 లక్షల యూరియా సంచుల పంపిణీనా?: కలెక్టర్ ప్రకటనపై వేముల ప్రశ్నల వర్షం సొసైటీలపై నెపం నెట్టడం చేతకానితనమే.. అబద్దపు ప్రచారాలు మాని ఎరువులు అందించండి పెంచిన కంప్లెక్స్ ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలి బీజేపీ కేంద్ర, ప్రభుత్వానికి డిమాండ్

రా×జ కి ప్రీమియం చెల్లించక రైతు భీమా పథకం అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రభుత్వం యూరియా సమస్యలు తీర్చకపోతే ఏ గ్రామ రైతులు ఆ గ్రామానికి కథానాయకులై కాంగ్రెస్ పార్టీ నాయకులను నీలాదీయాలి

ప్రభుత్వము ముందు పలు డిమాండ్లను ఉంచిన ఎమ్మెల్యే వేముల

ఫోన్ లో డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాము అని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమణ

**బాల్కొండ:**

రైతులను ఇబ్బంది పెడుతున్న యూరియా యాప్ ను పూర్తిగా రద్దు చేయాలనీ, రైతులకు ఎకరానికి నాలుగు సంచుల యూరియాను ఎలాంటి ఆంక్షలు లేకుండా ఒకేసారి పంపిణీ చేయాలని మరియు సొసైటీలో షాపుల్లో సరిపడా యూరియా విరివిగా ఉంచాలని పలు డిమాండ్‌తో బాల్కొండ నియోజకవర్గం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చీఽ 63 వేల్పూర్ ౘ రోడ్ భారీ ధర్నా, రస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బాల్కొండ శాసనసభ్యులు, మాజీ మంత్రి శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు కడుపు మంటతో, ఆవేదనతో రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితిని ఈ రాక్షస ప్రభుత్వం, దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని ధ్వజమెత్తారు. “ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం” ఎన్నటికీ ముందడుగు వేయలేదని, రైతులు లేకపోతే రాజ్యమే లేదని మన పెద్దలు చెప్పిన మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు ప్రతి చిన్న అవసరానికి, హక్కుల కోసం రోడ్లెక్కి కొట్లాడాల్సి వస్తోందని, అలాంటి దారుణమైన పరిస్థితి నేడు రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) రైతులను కంటికి రెప్పలా, గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి కొనియాడారు.. దశాబ్దాలుగా తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న కరెంట్ కష్టాలను దూరం చేస్తూ 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.లకాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి, వరద కాల్వల ద్వారా గోదావరి జలాలను పోచంపాడుకు తరలించి, అక్కడి నుండి కప్పలవాగు, పెద్దవాగులను నింపిన విధానాన్ని గుర్తుచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా చెక్ డ్యామ్‌లను నిర్మించి, భూగర్భ జలాలను పెంచి రైతాంగానికి సాగునీటి ధోకా లేకుండా చేశామని వివరించారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా పంపిణీలో డిజిటల్ యాప్‌ల పేరుతో కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు.కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అవసరమైన యూరియాను ఎకరానికి 4 సంచుల చొప్పున ఒకేసారి సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన వల్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి ఆందోళనలు నిర్వహిస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంక్సాపూర్ గ్రామంలో ప్రారంభమైన ఈ నిరసన జ్వాలలు మోర్తాడ్, తిమ్మాపూర్, ధర్మోరా, వేల్పూర్,డొంకల్, మెండోరా, కమ్మర్‌పల్లి, బడా భీమ్‌గల్ వంటి అనేక గ్రామాలకు విస్తరించాయని,బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనూ, రైతులు స్వతంత్రంగానూ రాస్తారోకోలు చేస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారని వివరించారు.జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ శాఖాధికారులు ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చేస్తున్న ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు చెప్తున్న లెక్కల ప్రకారమే జిల్లాలో మొత్తం 3 లక్షల మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 1.5 లక్షల మందికి మాత్రమే 4 లక్షల యూరియా సంచులను పంపిణీ చేశారని, అంటే ఒక్కో రైతుకు రెండు సంచులు కూడా సరిగా అందలేదని ఎద్దేవా చేశారు. మిగిలిన 1.5 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు ఒక్క సంచి కూడా అందలేదని ఆరోపించారు.జిల్లాలో దాదాపు 6 లక్షల ఎకరాల సాగు భూమి ఉందని, ఎకరానికి కనీసం 4 సంచుల చొప్పున లెక్కించినా ఒకే పంట కాలానికి 24 లక్షల సంచుల యూరియా అవసరమవుతుందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 4 లక్షల సంచులు మాత్రమే ఇచ్చి, ఇంకా 20 లక్షల సంచుల కొరత ఉండగా స్టాక్ ఫుల్ ఉందని ప్రకటించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సొసైటీలు డిఫాల్ట్ అయ్యాయంటూ కాంగ్రెస్ నేతలు సాకులు వెతుకుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వ వేధింపుల చర్యల్లో భాగంగా ఇప్పటికే సొసైటీ చైర్మన్లపై మూడు సార్లు ప్రత్యేక ఆడిట్ నిర్వహించినప్పటికీ ఎలాంటి అవకతవకలు తేలలేదని, 2014కు పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆ బకాయిలు ఉన్నట్లు ఆడిట్‌లో స్పష్టమైందని గుర్తు చేశారు. ఒకవేళ సొసైటీలపై ఏవైనా చర్యలు తీసుకోవాలనుకుంటే తీసుకోవచ్చని, కానీ దానిని సాకుగా చూపి రైతులకు ఎరువులు నిలిపివేయడం దుర్మార్గమన్నారు. డీఫాల్ట్ కానీ సొసైటీ ల్లో మరియు ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులలో కూడా ఎందుకు యూరియా దొరకడం లేదని అయన ప్రశ్నించారు. చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బాల్కొండ రైతాంగం అంత అమాయకులు కారని హితవు పలికారు

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎరువుల కొరత రాకుండా అన్‌సీజన్‌లోనే ముందస్తుగా నిల్వలను తెప్పించి సొసైటీలు, దుకాణాలలో సిద్ధంగా ఉంచేవారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం కోటాలు తగ్గించిన సమయంలో, తాము స్వయంగా ఢిల్లీకి వెళ్లి అప్పటి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చించి, రాష్ట్రంలో పెరిగిన సాగు విస్తీర్ణం, ప్రాజెక్టులు, చెక్‌డ్యామ్‌ల వివరాలను వివరించి ఒప్పించి అదనపు కోటాలు సాధించుకున్నామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి గానీ రైతుల పట్ల ఆ కనీస బాధ్యత లేదని విమర్శించారు.గతంలో రూ. 1200 గా ఉన్న 20:20 (బీస్ బీస్) ఎరువుల బస్తా ధరను నేడు ఏకంగా రూ. 2150 కి జీలుగు 1450 నుండి ఎకంగా 2450 కి పెంచి బీజేపీ కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించకపోతే సమాజం ఏం తింటుందని ప్రశ్నించారు. రైతులను రోడ్ల మీద కూర్చోబెట్టడమే ఈ ప్రభుత్వాల సాధన అయితే, రాబోయే రోజుల్లో అన్నదాతలు పాలకులకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎకరానికి రూ.10,000 చొప్పున రైతు బంధు అందించి, రూ.75,000 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని,అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, ఐదు సీజన్లు గడిచినా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. అలాగే రూ.2 లక్షల రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కాలేదని, బాల్కొండ నియోజకవర్గంలో అనేక మంది రైతులు ఇంకా లబ్ధి పొందలేదని పేర్కొన్నారు.యూరియా సరఫరా విషయంలో కేసీఆర్ ప్రభుత్వం ముందస్తుగా నిల్వలు ఏర్పాటు చేసి రైతులకు సులభంగా అందుబాటులో ఉంచేదని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత రైతులకు స్మార్ట్‌ఫోన్లు, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో యూరియా పొందడం కష్టమవుతోందన్నారు. ఒకేసారి అవసరమైన ఎరువులు ఇవ్వకుండా పరిమితంగా పంపిణీ చేయడం వల్ల రైతులు పలుమార్లు తిరగాల్సి వస్తోందని విమర్శించారు.

# అరణ్య అర్బన్ పార్కును వర్చువల్ గా ప్రారంభోత్సవం చేసిన సీ.ఎం

### పాల్గొన్న ఎమ్మెల్యే పైడి, కలెక్టర్ ఇలా త్రిపాఠి

### మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు హామీ

**ఆర్మూర్: ప్రజా జ్యోతి:** నిజామాబాద్ నగర శివారులో గల మాక్లూర్ మండలం చిన్నాపూర్ వద్ద ఏర్పాటు చేసిన అరణ్య అర్బన్ పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ పద్ధతిలో గురువారం గుర్రంగూడ నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అర్పన, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, వి. భుజంగ రావు, అదనపు డీసీపీ శుభం ప్రకాష్ నగ్రాలే, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తదితరులు అరణ్య అర్బన్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సఫారీ వాహనంలో పర్యటించి అర్బన్ పార్క్ లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఓపెన్ జిమ్ లు, వాకింగ్ ట్రాక్, ప్లే జోన్ ఏరియా, కల్వర్టులు, పర్కులేషన్ ట్యాంకులు, వాచ్ టవర్, సోలార్ ద్వారా నడిచే బోరుబావులు, రోడ్డు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, అటవీ ప్రాంతాన్ని కాపాడడానికి ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు, సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు, ప్రజలకు ఆహ్లాదం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అటవీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో అటవీ శాఖ కార్యక్రమాలను సైతం ప్రభుత్వం కొనసాగించిందని గుర్తు చేశారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చెట్లు నరకడం ఎంతో సులభం అని, కానీ పర్యావరణానికి, ప్రాణికోటికి ఎంతో మేలు చేకూర్చే మొక్కలు నాటి, వాటిని కాపాడడం గురించి ఎంతో మంది తమకు ఎందుకులే అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి భాగస్వామ్యం ఉన్నప్పుడే, పచ్చదనం పెంపొందించబడుతుందని అన్నారు. జిల్లాలో అటవీ శాఖ పరంగా చేపట్టే కార్యక్రమాలకు. జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, 63వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకుని, నిజామాబాద్ నగరానికి ఐదు కిలోమీటర్ల దూరంలోనే 476 ఎకరాల విస్తీర్ణంలో అరణ్య అర్బన్ పార్క్ ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దైనందిన కార్యకలాపాలతో



అలసిన వారికి అర్బన్ పార్క్ ఆహ్లాదం పంచుతుందని, వ్యాయామం చేసుకునే వారికి మరింత వెసులుబాటు ఏర్పడిందని అన్నారు. అర్బన్ పార్క్ లో మరిన్ని వసతులు అందుబాటులో తెచ్చేలా జిల్లా యంత్రాంగం చొరవ చూపాలని అన్నారు. అర్బన్ పార్క్ లో అసాంఘిక శక్తులకు ప్రవేశం లేకుండా గట్టి నిఘా ఉంచాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ ప్రాంత సంరక్షణ, విస్తీర్ణం పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అడవులకు నష్టం కలిగించే వారి పట్ల అటవీశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయన్న, డీఎఫ్ఓ సుధాకర్, సర్పంచ్ లు కే.లత, గంగాధర్, చిన్నా, విద్యార్థిని, విద్యార్థులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా ఏకార్ పాషా నియామకం.



**రెంజల్,జూన్ 17(ప్రజాజ్యోతి ):** నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి ఈసెపల్లి మహేష్ ఆధ్వర్యంలో నిజామబాద్ జిల్లా ఉపసర్పంచ్ల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్,లక్కీ రెడ్డి, కమలాకర్ రెడ్డి,సమావేశానికి హాజరై ముందుగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళు లార్పించి పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు.సమావేశం అనంతరం నిజామాబాద్ జిల్లా నుండి ఏకార్ పాషాను రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు గా నియమించారు. ఈ సందర్భంగా ఏకార్ పాషా మాట్లాడుతూ తనపై నమ్మకం తో పెద్ద బాధ్యత ను అప్పజేప్పినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ ఉప సర్పంచుల సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా లోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి వినతి

ఎమ్మెల్యేను కలిసిన నిరుద్యోగ అభ్యర్థులు

ఉద్యోగ నోటిఫికేషన్లు వెనువెంటనే విడదల చేయాలని విన్నపం

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

**నిజామాబాదు రూరల్ (ప్రజా జ్యోతి)జూన్ 18** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లను వెనువెంటనే విడుదల చేసేలా చొరవ చూపాలని కోరుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు విన్నవించారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయడంతో పాటు



పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. 20 వేల పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడేలా చూడాలని తద్వారా అనేకమంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా గ్రూప్స్, డీఎస్సీ తదితర విభాగాల వారీగా ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్లు జారీ అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉందని అందుకు నిదర్శనమే ఇప్పటి వరకు దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. దీంతో అభ్యర్థులు సంతోషం వ్యక్తంచేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ ఆర్ఎం, డిప్యూటీ ఆర్ఎం

నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేతో భేటీ

ఆర్టీసీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచన

పలు అంశాల పై చర్చ

**నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి )జూన్** 18 ఇటీవల నిజామాబాద్ ఆర్టీసీ ఆర్ఎం(రీజినల్ మేనేజర్), డిప్యూటీ ఆర్ఎం గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమూర్తి, పి.జ్యోతి లు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. అనంతరం పలు అంశాల పై చర్చించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు రవాణా సౌకర్యం



కల్పించడంలో అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అధికారులు ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని సూచించారు.

## హరితశోభ దిశగా నందిపేట.. 3 వేల మొక్కల మంజూరు

**నందిపేట, ప్రజాజ్యోతి:** గ్రామంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు నందిపేట గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో చిన్నాపూర్ నర్సరీ నుంచి 3,000 మొక్కలు నందిపేటకు మంజూరయ్యాయి. గ్రామాన్ని హరితశోభతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ ఎర్రం లింగం నూడా (చీఖణూా) చైర్మన్ కేశవేణును కలిసి మొక్కల



కేటాయింపునకు వినతిపత్రం అందజేశారు.సర్పంచ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్ కేశవేణు వెంటనే 3 వేల మొక్కలను మంజూరు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలో గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, పాఠశాలలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు గ్రామ పంచాయతీ ఏర్పాట్లు చేస్తోంది. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.గ్రామంలో పచ్చదనం పెరగడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించి మొక్కల మంజూరుకు కృషి చేసిన నూడా చైర్మన్ కేశవేణుకు సర్పంచ్ ఎర్రం లింగం కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంఘాల్లో పారదర్శకతకే పెద్దపీట

24 గ్రూపుల ఆర్థిక లావాదేవీలపై సీఏ ఆడిట్

ఇందల్వాయి మండలంలో మహిళా సంఘాల సామాజిక తనిఖీ పూర్తి

ముగిసిన మహిళా గ్రూపుల వార్షిక లెక్కల పరిశీలన





**ఇందల్వాయి, జూన్ 18, (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక జవాబుదారీతనం పెంపొందించడమే లక్ష్యంగా సామాజిక తనిఖీ నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం 24 గ్రామ సంఘాల పరిధిలోని మహిళా గ్రూపుల సామాజిక, ఆర్థిక లావాదేవీలను చార్టర్డ్ అకౌంటెంట్ చేత సమగ్రంగా ఆడిట్ చేయించారు. ?మహిళా సంఘాలు పొందిన పొదుపు మొత్తాలు, బ్యాంక్ లింకేజీ రుణాలు, అంతర్గత అప్పుల పంపిణీ రికవరీలకు సంబంధించిన రికార్డులను అధికారులు, ఆడిట్ బృందం నిశితంగా పరిశీలించారు. ప్రతి పైసాకు సంబంధించిన లెక్కలను పారదర్శకంగా రికార్డుల్లో నమోదు చేసినట్లు ఆడిట్ ప్రతినిధులు పేర్కొన్నారు.
?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చార్టర్డ్ అకౌంటెంట్ ద్వారా ఆడిట్ నిర్వహించడం వల్ల సంఘాల్లో నిధుల దుర్వినియోగానికి ఆస్కారం ఉండదని, సభ్యుల మధ్య నమ్మకం ఐక్యత పెరుగుతుందని తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహించిన మహిళా సంఘాల ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. పి. ఎం కిరణ్,ఎ. పి ఎం , సీసీ లు, ఉదయ్, స్వప్న, పండరి, రూమెంద్ర, గ్రామ సంఘం అధ్యక్షులు,స్థానిక ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ప్రమాదం రెండు గేదెల మృతి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 18** ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారి పై గురువారం తెల్లవారుజామున ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ విషయాన్ని టోల్ ప్లాజా హైవే పెట్రోలింగ్ సిబ్బంది ఇందల్వాయి పోలీసులకు సమాచారం అందించగా తక్షణమే స్పందించిన ఇందల్వాయి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గేదెల మృతిపై సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించారు, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పట్టుకుంటామని ఇందల్వా ఎస్సై సుమలత తెలిపారు, రాత్రి వేళల్లో పాడి రైతులు తమ పశువులను రోడ్లపైకి వదిలేయడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల వాహనదారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతోందని పెట్రోలింగ్ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు. హైవేలపై పశు వులను వదిలిపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, కొందరు రైతులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు,
పాడి రైతులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సాయంత్రం వేళల్లో తమ పశువులు ఇంటికి చేరుకోకపోతే వాటిని వెతికి సురక్షితంగా ఇంటికి తెచ్చుకోవాలని కోరారు. పశు వులను రోడ్లపైకి రాకుండా చూసుకోవడం ద్వారా అటు పశువుల ప్రాణాలను, ఇటు వాహనదారుల ప్రాణాలను కాపాడవచ్చని టోల్ ప్లాజా సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మార్వో బాలయ్య

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 18** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ ప్రధానిగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మార్వో జి బాలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్ రూమ్ పరిశుభ్రంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యమైన మెనూ అమలు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో కిచెన్ రూమ్ తో పాటు పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని తెలిపారు. అలాగే విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడంలో లేదా మెనూ ప్రకారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకని గంగమణి గంగారం. ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆర్ ఐ ప్రవీణ్ కుమార్. జిపిఓ ప్రమోద్ గంగారాములు పాల్గొన్నారు



# మహిళల సాధికారత కోసం అవగాహన సదస్సు కార్యక్రమం



**జక్రాన్ పల్లి , జూన్ 18 ( ప్రజా జ్యోతి )** జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మహిళా శిశు మరియు దివ్యాంగుల జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళ సాధికారత కేంద్రం డిహెచ్ఈ డబ్ల్యు ద్వారా ఉపాధి హామీ పనుల వద్ద ఉపాధి కూలీలకు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా స్పెషలిస్ట్ ఫైనాన్షియల్ లెట్రాసి పుష్ప మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం అమలు చేస్తున్న మిషన్ శక్తి పథకం , బాలికలు మరియు మహిళల రక్షణకు సంబంధించిన వివిధ సంక్షేమ పథకాలు అత్యవసర సహాయ సేవల కోసం 181 , మహిళా హెల్ప్ లైన్ 1098 పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కల్పించారు అలాగే స్వయం ఉపాధి అవకాశాల కోసం పీఎంఈజీపి బాలికల భవిష్యత్తు భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం ప్రయోజనాలను ప్రజలకు వివరించారు మహిళలు , యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ , పంచాయతీ కార్యదర్శి గౌతమి , ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నరసయ్య , ఉపాధి కూలీలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నాళేశ్వర్ గ్రామంలో ఘనంగా టిఆర్ఎస్ జండా పండుగ కార్యక్రమం




టిఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు

నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో ఈరోజు కల్వకుంట్ల కవిత నూతనంగా ప్రారంభించిన తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ యొక్క జెండా పండుగ కార్యక్రమాన్ని గురువారం నాళేశ్వర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టి యొక్క జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి మరియు రామ్ కిషన్ రావు కల్వకుంట్ల కవిత నూతనంగా ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ యొక్క లక్ష్యాలను సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే దిశగా ఈ జెండా పండుగ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సామాజిక తెలంగాణే లక్ష్యంగా తెలంగాణకు రక్షణగా ఈ తెలంగాణ రక్షణ సేనగా పార్టీ పని చేస్తున్నదని తెలంగాణ ప్రజలకు అండగా టిఆర్ఎస్ ఫార్టీ ఉంటాదనని ప్రజలకు భరోసాను కల్పిస్తూ ఈ జెండా పండుగ నిర్వహించడం జరుగుతున్నదన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నవీనాచారి రామ్ కిషన్ రావు,కిషోర్,వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు,ఆశిష్,కృష్ణ అవంతి రావు,ప్రవీణ్,లక్ష్మినారాయణ,జనార్ధన్,విజయలక్ష్మి,కరిపె రాజు,శంకర్, శ్రీనివాస్ గౌడ్,మహేష్ తదితరులు,మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఎస్ఐఆర్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఆర్డిఓ ఎం. విజయ కుమారి....




**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 18 :** బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో గురువారం ఎస్ఐఆర్-2026పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ నియోజకవర్గ పరిధిలోని బిఎల్ఓ లకు, బిఎల్ఓ సూపర్వైజర్ లకు, ఏఈఆర్ఓ, తహసీల్దార్ లకు, మాస్టర్ ట్రైనీ లతో కలిసి ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విజయకుమారి,మాస్టర్ ట్రైనీ లు కలిసి, సర్ ప్రక్రియలో గల పూర్తి సూత్రాలను వివరించారు. పాటించాల్సిన నిబంధనలు, ఓటర్ జాబితాను రివైజ్ చేసే క్రమంలో ఉపయోగించే మొబైల్ యాప్ వాడే పద్ధతి, సరియైన ఓటర్ లను గుర్తించి మాపింగ్ చేసే విధానం, సరికాని ఓటర్లను గుర్తించి తీసుకోవాలన్న తదుపరి చర్యల గురించి, మొదలగు నియమ నిబంధనలపై విస్తృతంగా చర్చించారు. బిఎల్ఓ ల నుండి సందేహాలను స్వీకరించి, వాటికి తగు పరిష్కారాలను సూచించారు.

# జవహార్ నవోదయ (ఇంటర్మీడియట్) ఎంపికైన సత్యశోధక్ విద్యార్థిని

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ జవహార్ నవోదయ విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం (2026--27) ఇంటర్మీడియట్ (11వ తరగతి) ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఈ. లక్ష్మి సహస్ర ఎంపికయ్యిందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతిలో 562 మార్కులు సాధించిన ఈ. లక్ష్మి సహస్ర జవహార్ నవోదయ విద్యాలయ సమితి వారు నిర్వహించిన ప్రవేశ ప్రక్రియలో అర్హత సాధించి ఇంటర్మీడియట్ విద్యకు ఎంపిక కావడం విద్యార్థిని కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం.. ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి ఆహ్వానం

ఆయుష్ ఆధ్వర్యంలో నిర్వహణ



**నిజామాబాదు రూలర్ ( ప్రజా జ్యోతి) జూన్ 18** ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం సముదాయ మందిరంలో ఆయుష్ మరియు మేర యువభారత్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి ఆ శాఖ అధికారులు ఆహ్వానం పలికారు . ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారులు డా.తిరుపతి, డా.ఎల్.వెంకటేష్ లు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

# మైనింగ్ శాఖ అధికారులు పలు వాహనాలను తనిఖీలు చేశారు



**ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్ 18** బాల్కొండ మండల కేంద్రంలో మైనింగ్ శాఖ అధికారులు ఇటుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మైనింగ్ శాఖకు టాక్స్ కట్టనందుకు ఒక ట్రాక్టర్ ను పట్టుకొని బాల్కొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ప్రతి సంవత్సరం విధిగా మైనింగ్ టాక్స్ కట్టుకోవాలని అధికారులు తెలిపారు. మైనింగ్ టాక్స్ కట్టకుండా వాహనాన్ని నడిపిన ఎటువంటి వారికైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నాగేశ్వర్, సిబ్బంది రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# విద్యతోనే భవిష్యత్ వెలుగు






నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం -- విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్ ఉపేందర్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరానికి ఘనంగా శ్రీకారం

విద్యార్థులకు పుస్తకాలు అందజేసిన ప్రజాప్రతినిధులు

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:**
వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ పాఠశాలలు తిరిగి ప్రారంభమైన సందర్భంగా ఏర్గట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా సంవత్సరానికి ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి విద్యారంభం చేయించారు.
అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో పాటు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఉపేందర్ రెడ్డి సూచించారు.
ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు నడిపి ముత్తన్న, క్యాషియర్ నర్సారెడ్డి, పాఠశాల చైర్‌పర్సన్ నాగరాణి, ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడంతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**– విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది**



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి)** జిల్లాలోని గర్గుల్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూకేజీ తరగతిని ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం సంచారజాతుల పిల్లలను పాఠశాలలో చేర్పించి వారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రెండు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హైస్కూల్ , ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. గర్గుల్ పాఠశాలకు చెందిన నలుగురు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న 12 మంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ సన్మానించి అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూనే విద్యలో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక బాధ్యత తీసుకుని చదువుకు ప్రాధాన్యత ఇస్తుండటం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రగతి కోసం గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసించేలా అందరూ కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, ఎంఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో, సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పి.డి. మధుసూదన్, సీఆర్పీ రాములు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల ను సీజ్ చేయాలి

**యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం**

**కామారెడ్డి టౌన్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అనుమతి లేకుండా బుక్స్ యూనిఫాం అమ్ముతున్న శ్రీ చైతన్య స్కూల్ ని. సీజ్ చేయాలి.శ్రీ చైతన్య స్కూల్స్ బుక్స్ సీజ్ చేయించిన యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం, రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. యూఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధల నాగరాజు,ప్రధాన కార్యదర్శి నాగళ్ల సతీష్, లు వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని ధర్మశాల పక్కన ఒక ప్రైవేట్ బిల్డింగులో దొంగ చాటున చైతన్య పేరుతో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వేల రూపాయలతో అమ్మడం జరుగుతున్న సందర్భంలో అడ్డుకొని బుక్స్ సీజ్ చేయించడం జరిగింది అని అన్నారు.
జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వం మారిన పాఠశాల విద్యాను అందిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో మాత్రం నియంత్రించడం లో ప్రభుత్వలు ఎందుకు చొరవ చూపించడం లేదని ప్రశ్నించారు.ఫీజులు నియంత్రిస్తుంది. కానీ పాఠశాల మరియు ఇంటర్మీడియట్. విద్యకి మాత్రం ప్రభుత్వాలు ఎందుకు ఫీజులను నియంత్రించడం లేదు. కనీసం విద్యా కు చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో పేరెంట్స్ కమిటీని ఏర్పాటు చేయాలని ఉంది. పేరెంట్స్ కమిటీ నిర్ణయించిన ఫీజులు మాత్రమే తీసుకోవాలని ఉంది. కానీ పాఠశాలల తీరు 4 వ క్లాస్ నుండి ఐఐటి జేఈఈ మెయిన్స్ అని కోర్సుల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉండడం జరుగుతుంది.
అన్నారు వెంటనే దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఫీజులను నియంత్రించే చట్టాన్ని అమలు చేయాలని నాణ్యమైన విద్య ను అవసరమైన ధరకు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అందేలా ప్రభుత్వాలు చూడాలన్నారు.
కామారెడ్డిలో చైతన్య స్కూల్ ని సీజ్ చేసే వరకు పోరాడుతామని విద్యాశాఖ అధికారులు కోరారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణని రూపొందించుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో జిల్లా నాయకులు కందుకూరి మధు, నాగల నరేష్ , మస్కూరి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ వెంకటి**

**నాగిరెడ్డిపేట్,జూన్18(ప్రజాజ్యోతి):** ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో మంచి వైద్యులు ఉంటున్నారని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బును పోగొట్టుకోవద్దని కామారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ వెంకటి అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ వివరాలు,మందుల స్టాకు వివరాలు, సిబ్బంది వివరాలను వైద్యాధికారి సృజన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.మండలంలోని వదలపర్తి సబ్ సెంటర్ లో ఒక్క ఏఎన్ఎం కూడా లేరని అక్కడ ఏఎన్ఏంను భర్తీ చేయాలని డిఎంహెచ్ఓ దృష్టికి వైద్యాధికారి తీసుకెళ్లారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో డబ్బులతో కూడుకున్నటువంటి విలువైన టెస్టులు ఉచితంగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డయేరియా,మలేరియా,డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు.గత సంవత్సరంలో 116 మంది డెంగ్యూ బారిన పడ్డారని,ఈ సంవత్సరంలో నాగిరెడ్డిపేట్ మండలం నుంచి 14 డయేరియా కేసులు వచ్చాయని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన కాన్సర్ రిజిస్ట్రీలో భాగంగా జిల్లాలో కాన్సర్ బారిన పడిన రోగుల వివరాలను సేకరిస్తున్నామని ఆయన తెలిపారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులకు కాన్సర్ బారిన పడిన రోగులవివరాలు అందజేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జూన్ 28 నుంచి పల్స్ పోలియో ప్రారంభం అవుతుందని,29,30 తేదీల్లో ప్రతి ఇంటికి 0నుండి 5సంవత్సరాలు గల పిల్లలకు పల్స్ పోలియో వాక్సిన్ అందజేస్తామని వీటికోసం జిల్లాలో సుమారు 1లక్షా 6 వేల పిల్లలను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం రోగుల వద్దకు వెళ్లి మాట్లాడారు.





చికిత్సలు అందుతున్నాయా మందులు ఇస్తున్నారా వైద్యం మంచిగా అందుతుందా అనే వివరాలను అడిగి తెలుసుకొని వైద్యులు, సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.

# ఎన్నారై దేవినేని శ్రీకాంత్ దాతృత్వం లో 10వ తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాలు

ప్రథమ స్థానం అక్షయకు 15 వేలు, ద్వితీయ స్థానం రిషబ్ కిరణ్‌కు 10 వేలు, రూపాయలు అందజేత



**ప్రజా జ్యోతి బోధన్. జూన్ 18.**.బోధన మండలం పెంట కుర్ద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గురువారం నగదు పురస్కారాలను అందజేశారు. సాలంపాడు గ్రామానికి చెందిన ఎన్నారై దేవినేని శ్రీకాంత్ విద్యార్థులను ప్రోత్సహించే సదుద్దేశంతో నగదు పురస్కారాలను ఏర్పాటు చేశారు. శ్రీకాంత్ తల్లిదండ్రులు దేవినేని సత్యనారాయణ, పార్వతి గార్ల చేతుల మీదుగా ఈ పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని అక్షయకు రూ.15, వేలు రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థి రిషబ్ కిరణ్‌కు రూ.10, వేల రూపాయలు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ తల్లిదండ్రులు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ప్రతిభ, పట్టుదలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ స్వగ్రామం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం సహకరిస్తూ,ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న దేవినేని శ్రీకాంత్ సేవలను పాఠశాల,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన గృహాల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం గర్గుల్ గ్రామంలో భూమి పూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులు శ్రీమతి రావుల పెద్ద ఎల్లమ్మ, భిక్షపతి, శ్రీమతి దానబోయిన జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కలెక్టర్ శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్న గృహ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యతతో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరగా గృహ ప్రవేశం చేసుకునేలా అధికారులు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు జిల్లాలో మొదటిసారిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న తమకు సొంత ఇంటి కల నెరవేరిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, హిమబిందు, డిఎల్పిఓ శ్రీనివాస్, సర్పంచ్ దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బైక్ ఢీకొని వ్యక్తి మృతి

**కామారెడ్డి టౌన్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** దేవుని పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్చిపూర్ రోడ్ లోని చర్చి సమీపంలో రోడ్డుపై రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనగా, ఒక బైక్ పై ప్రయాణిస్తున్న పుల్గం వెంకటస్వామి(39) తండ్రి రాజయ్య గ్రామం నందివాడ, తాడ్వాయి మండలం అను వ్యక్తి తలకు గాయంతో అక్కడికక్కడే మరణించాడు.
మరణించిన వ్యక్తి ఒక కంపెనీలో రికవరీ ఏజెంట్గా పని చేస్తున్నారని స్థానిక పోలీసులు తెలపడం జరిగింది.



## పిల్లాడ్ని సర్కార్ స్కూల్‌లో చేర్పించిన కలెక్టర్

**విజయనగరం :** లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించి పిల్లలను కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో చదివించేందుకు తల్లిదండ్రులు తహతహలాడుతున్న రోజులివి. చివరికి ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు సైతం తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థలకే పంపుతున్న తరుణంలో.. ఒక జిల్లా అత్యున్నత అధికారే ఆదర్శంగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి తన కుమారుడు క్రిష్ ధరణ్‌రెడ్డిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని చేతల్లో నిరూపించారు.కలెక్టర్ ప్రభాకరరెడ్డికి ఇది కొత్తేమీ కాదు. గతంలో ఆయన ఎక్కడ పనిచేసినా తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించారు. గతంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు, ఆ తర్వాత విజయవాడలో శాప్ ఎండీగా పనిచేసిన కాలంలోనూ ఆయన ఇద్దరు పిల్లలను విజయవాడ పటమటలోని జెడ్పీ హైస్కూల్‌లోనే చదివించారు. అక్కడ క్రిష్ ధరణ్‌రెడ్డి తొమ్మిదో తరగతి పూర్తి చేయగా, ప్రస్తుతం ప్రభాకరరెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా బదిలీ కావడంతో.. కుమారుడిని పార్వతీపురంలోని ప్రతిష్ఠాత్మక 'డాక్టర్ దిండిగల్ వెంకట్రావు మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్' లో పదో తరగతిలో చేర్పించారు. సాధారణ ప్రైవేట్ స్కూల్ విద్యార్థిలాగే క్యూలైన్‌లో నిలబడి అడ్మిషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ ఏడాది విడుదలైన ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల సత్తాను చాటాయి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు గట్టి పోటీ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 590 కి పైగా మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. మరీ ముఖ్యంగా, కలెక్టర్ ప్రభాకరరెడ్డి నేతృత్వంలోని పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం ఉత్తీర్ణతతో వరుసగా నాలుగో ఏడాది కూడా రాష్ట్రంలోనే నెం.1 స్థానాన్ని కైవసం చేసుకుంది. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందనడానికి ఈ రికార్డు స్థాయి ఫలితాలే నిదర్శనం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కలెక్టర్ల సదస్సులో ప్రభాకరరెడ్డి విద్యా విధానాలను, ఆయన ప్రవేశపెట్టిన ముస్తాబు విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

**రెట్టింపైన ఉపాధ్యాయుల బాధ్యత**

ఒక జిల్లా మేజిస్ట్రేట్ కుమారుడు తమ పాఠశాలలో చేరడంతో స్కూల్ సిబ్బంది, తోటి విద్యార్థుల తల్లిదండ్రులలో ఒక కొత్త ఉత్సాహం, నమ్మకం నెలకొన్నాయి. కలెక్టర్ కుమారుడు తమ స్కూల్‌లో చేరడం వల్ల విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు, పర్యవేక్షణ లభిస్తాయని, బోధనలో తమ బాధ్యత కూడా మరింత పెరిగిందని ప్రధానోపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఇదే పాఠశాలలో ఐటీడీఏ పీవోగా పనిచేసిన కూర్మనాథ్ కూడా తన కుమారుడిని చదివించారు.అధికార గర్వం ప్రదర్శించకుండా, ప్రభుత్వ బడుల బలోపేతానికి స్వయంగా కలెక్టరే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సమాజానికి ఒక గొప్ప సందేశాన్నిచ్చింది. పెద్ద పెద్ద పదవుల్లో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినప్పుడే సామాన్యులకు కూడా ఆ వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది. కార్పొరేట్ పాఠశాలల ఫీజుల భారాన్ని మోయలేక సతమతమవుతున్న మధ్యతరగతి తల్లిదండ్రులకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తీసుకున్న నిర్ణయం ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## తీర ప్రాంతాల్లో హరిత వలయాలు.

**విజయవాడ :** ఏపీ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం సరికొత్త వ్యూహాలతో స్పీడ్ పెంచింది. రాజధాని అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహజ వనరులను వాడుకుంటూ అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా... ఏపీకి ఉన్న సుదీర్ఘ తీర ప్రాంతాన్ని అటు టూరిజం పరంగా, ఇటు పర్యావరణ పరంగా అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళుతోందిఏపీ కోస్తా తీరాన్ని శరవేగంగా అభివృద్ధి చేయడమే కాకుండా, పర్యావరణ రక్షణ కోసం 'కోస్తా గ్రీన్ బెల్ట్'ను విస్తరించేందుకు డిప్యూటీ పవన్ కల్యాణ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా ఈరోజు సచివాలయంలో అటవీ, పర్యావరణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన ఒక కీలక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.తీర ప్రాంతాల్లో భారీగా మొక్కలు నాటి, హరిత వలయాలను (గ్రీన్ జోన్స్) ఏర్పాటు చేయడం ద్వారా సముద్రపు కోతను అడ్డుకోవచ్చని, తుపానుల తీవ్రతను తగ్గించవచ్చని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దీనికోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ గ్రీన్ బెల్ట్ ప్రాజెక్ట్‌లో కేవలం ప్రభుత్వానిదే కాకుండా స్థానిక ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. తీర ప్రాంత గ్రామాల్లో సామాజిక అడవుల . పెంపకానికి ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులకు స్పష్టం చేశారు.

## రూ.750కే 15 లక్షల ప్రమాద బీమా

**రాజమండ్రి :** పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక భరోసా కోసం కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ పథకాలపై బీజేపీ ఏపీ శ్రేణులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాయి. ఇందులో భాగంగా ఈరోజు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పర్యటించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్... పోస్టల్ శాఖ ద్వారా కేంద్రం ప్రవేశపెట్టిన పథకాల ప్రత్యేక నమోదు స్టాల్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి వర్గాల సంక్షేమం కోసం ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా ప్రధానమంత్రి మోదీ అనేక వినూత్న పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. చౌకగా, అతి తక్కువ ప్రీమియంతో సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేలా లైఫ్ ఇన్సూరెన్స్ (జీవిత బీమా) పథకాలను కేంద్రం అమలు చేస్తోందన్నారు. కేవలం రూ. 750 చెల్లిస్తే చాలు.. ఏకంగా రూ. 15 లక్షల ప్రమాద బీమా సదుపాయం లభిస్తుందని వివరించారు. అలాగే పోస్టల్ ఆఫీసుల ద్వారా మరెక్కడా లేనంత అత్యధిక వడ్డీ ఇచ్చే పలు పొదుపు పథకాలను మోదీ ప్రభుత్వం సమర్థంగా చేపడుతోందని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ లబ్ధిని ప్రజల ముంగిటకే తీసుకెళ్లేందుకు తాము ప్లాన్ చేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ స్కీమ్స్‌లో ప్రజలు సులభంగా చేరేందుకు వీలుగా అన్ని నగరాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడమే మోదీ ప్రభుత్వ ధ్యేయమని, ఈ దేశాభివృద్ధి యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

## ఇంటర్ రిజల్ట్స్ రిలీజ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ (ఐపీఏఎస్ఈ)–2026 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్ మనమిత్ర సేవ ద్వారా కూడా తెలుసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఇంప్రూవ్ మెంట్ పరీక్షల ద్వారా తమ ఫలితాలను మెరుగుపరుచుకున్న వారిని అభినందించారు. వారి పట్టుదల, కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.మొదటి సంవత్సరం ఫలితాల్లో 2,29,034 మంది విద్యార్థుల్లో 1,35,435 మంది (59 శాతం) తమ స్కోర్‌ను మెరుగుపరుచుకున్నారు. అలాగే 1,09,003 మంది అభ్యర్థుల్లో 42,379 మంది (39 శాతం) ఉత్తీర్ణత సాధించి ఫలితాలను మెరుగుపరుచుకున్నారు. రెండో సంవత్సరం ఫలితాల్లో 91,303 మంది విద్యార్థుల్లో 48,149 మంది (53 శాతం) మెరుగైన ఫలితాలు సాధించారు. మరోవైపు 1,02,018 మంది అభ్యర్థుల్లో 57,327 మంది (56 శాతం) ఉత్తీర్ణత సాధించి తమ ఫలితాలను మెరుగుపరుచుకున్నారు.ప్రభుత్వం కల్పించిన అవకాశంతో మొత్తం 1.83 లక్షల మందికి పైగా విద్యార్థులు తమ మార్కులను పెంచుకోగలిగారు. అలాగే సాధారణ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన దాదాపు లక్ష మంది విద్యార్థులకు మరో అవకాశం లభించడంతో వారు ఉన్నత విద్య వైపు అడుగులు వేయడానికి మార్గం సుగమమైంది. విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యను కొనసాగించి మరిన్ని విజయాలు సాధించాలని లోకేశ్ ఆకాంక్షించారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ జేసీబీ పట్టివేత



**నాగిరెడ్డిపేట్,జూన్18(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని రాఘవపల్లి గ్రామా శివారులో అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న జేసీబీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.గ్రామా శివారులో అక్రమం మొరం తవ్వకం జరుగుతుందనే సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి తనిఖీ చేయగా గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అయిన నార్ల మహేష్,ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన నీల నారాయణ జేసీబీతో అక్రమంగా మొరం తరలిస్తుండడంతో ట్రాక్టర్ జేసీబీను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## గోజీగావు గ్రామంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**బిచ్కుంద జూన్ 18 (ప్రజాజ్యోతి)** మద్నూర్ మండలంలోని గోజీగావు ఎం. పి. పి. ఎస్.పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను గ్రామ సర్పంచ్ భారత్ రాథోడ్ . పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్. హెడమాస్టర్ దిగంబర్.తదితరులు పాల్గొన్నారు,

## నూతన డీఈఓ మల్లికార్జున్‌కు టిపిటిఎఫ్ నాయకుల సన్మానం



**కామారెడ్డి రూరల్, జూన్ 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లాకు నూతనంగా నియమితులైన జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అక్రమ డిప్యుటేషన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి విద్యాశాఖ సమస్యలను పరిష్కరించాలని డీఈఓకు వినతిపత్రం అందజేశారు.

దీనిపై స్పందించిన డీఈఓ మల్లికార్జున్, అక్రమ డిప్యుటేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలు అందజేస్తే వెంటనే పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని, అన్ని సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతల లింగం, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షురాలు నళిని దేవి, టి. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు నరేందర్, గోపు శ్రీనివాస్, సోలేటి నారాయణ, విజయశ్రీ, రాజశేఖర్, సునీల్ కుమార్, ఫెడరేషన్ సీనియర్ నాయకుడు ప్రకాశ్, హరీష్, గ్యార బాబయ్య, రాజ్‌కుమార్, మహమ్మద్ ఇలియాస్, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు త్వరితగతిన చెల్లించాలి

: డీటీఓకు ఉపాధ్యాయ సంఘం వినతి

డీటీఓకు 'ఉపాధ్యాయ' మాసపత్రిక అందజేత

బిల్లులపై స్పష్టత ఇచ్చిన అధికారులు



**కామారెడ్డి, రూరల్ జూన్ 18 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా ట్రెజరీ అధికారి (డీటీఓ)ని జిల్లా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి 'ఉపాధ్యాయ' మాసపత్రికను అందజేశారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హెచ్ఎస్ ()కు సంబంధించిన పలు సందేహాలను డీటీఓ దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా డీటీఓ స్పందిస్తూ, ట్రెజరీ కార్యాలయం పరిధిలో ఎలాంటి బిల్లులను ఉద్దేశపూర్వకంగా పెండింగ్‌లో ఉంచడం లేదని, ప్రభుత్వం నుంచి అవసరమైన క్లియరెన్స్ అందిన వెంటనే అన్ని బిల్లులను వరుసగా క్లియర్ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకుని, నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు డీటీఓ ఇచ్చిన వివరణపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే పెండింగ్ బిల్లులన్నీ ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, ట్రెజరీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏ ఓ



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 18** బీబీపేట మండల కేంద్రంలో వివిధ విత్తన మరియు ఎరువుల దుకాణాలను బుధవారం రోజున మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలు భాగంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలను తనిఖీ చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని ప్రతి ఒక్క రైతుకు బిల్లులు కచ్చితంగా ఇవ్వాలని చెప్పారు. మరియు గోదాముల వద్ద షాపు యొక్క పేరుతో స్టాక్ బోర్డు తప్పనిసరిగా అమర్చాలని హెచ్చరించారు.. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ నరేంద్ర, దుకాణ యజమాను దారులు, రైతులు పాల్గొన్నారు.

## సోమారం తాండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కేతావత్ రమేష్



**గాంధారి, జూన్ 18 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని సోమారం తాండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కేతావత్ రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్‌తో పాటు గ్రామస్థులు రమేష్‌ను అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం పార్టీ బలోపేతం కోసం ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రమేష్‌కు సూచించారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కేతావత్ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 18** బిబిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాత రాజు, సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లుకు ముగ్గు వేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఇల్లు కోసం చాలా ఇబ్బందులు పడ్డామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మాకు ఇంద్రమ్మ ఇల్లు రావడం చాలా సంతోషకరంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వార్డు మెంబర్ మల్లు గారి రోజా, మాజీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ జిల్లా నాయకులు మహమ్మద్ సలీం, మండల యువజన అధ్యక్షుడు మల్లుగారి మహేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ అరుణ్ శర్మ, మ్యాదరి సృజన, స్వామి, ప్రవీణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ బడిలో చేరితే ఇంటి పన్ను మాఫీ



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జూన్ 18** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచేందుకు నిజాంసాగర్ మండలం మంగ్లూర్ గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే తల్లిదండ్రులకు ఇంటి పన్నుతో పాటు నల్లా బిల్లును కూడా మాఫీ చేస్తామని సర్పంచ్ నర్మల రాజు ప్రకటించారు. 'ప్రైవేట్‌కు పోటీగా ప్రభుత్వ బడి' అనే లక్ష్యంతో ఈ నిర్ణయం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ప్రకటనకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభిస్తుండగా, మరింత మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ రమ్యశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతినెలా 100కు పైగా మొబైల్ ఫోన్ల రికవరీ

**ఈ ఏడాది ఇప్పటివరకు ?1.05 కోట్ల విలువైన 658 ఫోన్లు స్వాధీనం**

**గత 30 రోజుల్లోనే ?25.44 లక్షల విలువైన 159 మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన ప్రత్యేక బృందం**

**సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 4,939 మొబైల్ ఫోన్లు గుర్తింపు -- ?7.90 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగింత**

**జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి)** మొబైల్ ఫోన్ పోయిందని లేదా చోరీకి గురైందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 'సిఈఐఆర్' పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా తిరిగి పొందవచ్చని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, భరోసా ఇచ్చారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు, కీలకమైన డేటాను కలిగి ఉండే అత్యంత ముఖ్యమైన పరికరమని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు, గోప్యతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీసు యంత్రాంగం మొబైల్స్ రికవరీపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వివరించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలనే లక్ష్యంతో ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో, ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని (స్పెషల్ టీం) ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందని కొనియాడారు. జిల్లాలో రికవరీల గణాంకాలను వెల్లడిస్తూ.. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లోనే ?25.44 లక్షల విలువైన 159 మొబైల్ ఫోన్లను రికవరీ చేశామని, అలాగే ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు ?1.05 కోట్ల విలువైన 658 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గత ఏడాది కూడా సుమారు ?3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని గుర్తుచేశారు. సిఈఐఆర్ (సిఈఐఆర్) పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4,939 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, గుర్తించి.. సుమారు ?7.90 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు విజయవంతంగా అప్పగించడం జరిగిందని ఎస్పీ సగర్వంగా ప్రకటించారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని ఆయన అభినందించారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని, కాలయాపన చేయకుండా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, దుర్వినియోగం కాకుండా సిమ్ కార్డును బ్లాక్ చేయాలని సూచించారు. అనంతరం అధికారిక వెబ్‌సైట్ (షషష.ఎవఅఈ.న్రశీజ.ఱఅ) లో ఫోన్ ఐఎంఈఐ (ఐఎంఈఐ) నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. పోయిన మొబైల్ ఫోన్ల ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున, గుర్తుతెలియని లింకులు, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

## కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

స్టేషన్ పరిసరాలు, రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలన.

ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశం.

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి జూన్ 18. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ మరియు సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, వారు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలపై ఆరా తీశారు. స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికి ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దాన్ని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో నమోదు చేసి, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణపై స్పందిస్తూ.. పట్టణంలో వాహనాల తనిఖీలు, నాకాబందీలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, కేడీలు, పాత నేరస్థుల వివరాలపై ప్రతి సిబ్బందికీ పూర్తి అవగాహన ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు. పగలు, రాత్రి సమయాల్లో బీట్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ఆన్‌లైన్ రికార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. వీటితో పాటు సైబర్ నేరాలు, ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత వంటి కీలకమైన అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిబ్బందిని ఉద్దేశించి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యంతో పనిచేయాలని సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని స్పష్టం చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, చట్టబద్ధంగా సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణే కామారెడ్డి పోలీసుల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, పోలీసులకు సహకరిస్తూ అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని, వారి రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

"మీ భద్రత -- మా బాధ్యత" అనే నినాదంతో ప్రజలకు మరింత చేరువగా, మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు కామారెడ్డి పోలీసులు కట్టుబడి ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు.

# అంగన్వాడి చిన్నారులకు దుస్తుల పంపిణీ

**తిమ్మక్‌పల్లి గ్రామంలో సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం**

**చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ముందడుగు –**

**విద్యతో పాటు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి**



**కామారెడ్డి రూరల్, జూన్ 18 (ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ ఆధ్వర్యంలో చిన్నారులకు కొత్త దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగగా, చిన్నారులు కొత్త దుస్తులు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు చిన్నారులకు దుస్తులు అందజేసి వారి భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. అంగన్వాడి దశ నుంచే పిల్లల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ, విద్యపై ఆసక్తి పెంపొందించడం అత్యంత అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు. చిన్నారుల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో గ్రామ పంచాయతీ ముందుండి సహకరిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలని గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాది అని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా సామగ్రి, దుస్తులు వంటి అవసరాలను తీర్చేందుకు నిరంతరం చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ, చిన్నారుల సంక్షేమమే గ్రామాభివృద్ధికి అసలైన బలం అని పేర్కొన్నారు. విద్యతో పాటు ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి గ్రామంలోని ప్రతి చిన్నారికి అండగా నిలుస్తామని తెలిపారు. అంగన్వాడి టీచర్ సుజాత, యాదగిరి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు. పిల్లలకు అవసరమైన దుస్తులు అందించడం వల్ల తల్లిదండ్రులపై కొంత ఆర్థిక భారం తగ్గుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల్లో మరింత ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రానికి సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం చిన్నారులకు కొత్త దుస్తులు పంపిణీ చేసి మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తిమ్మక్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం చిన్నారుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు, గ్రామ పంచాయతీ సామాజిక బాధ్యతను మరోసారి చాటిచెప్పిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం

**చిన్నారులకు యూనిఫాంల పంపిణీ**

**క్యాసంపల్లి తండా గ్రామంలో విద్యా ప్రస్థానానికి శ్రీకారం**

**సర్పంచ్ భూక్య శ్రీనివాస్ హాజరు**

**చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు విద్యే పునాది అని ప్రజాప్రతినిధుల పిలుపు**



**కామారెడ్డి రూరల్, జూన్ 18 (ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల విద్యా ప్రస్థానానికి నాంది పలుకుతూ అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేసి వారికి విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, అంగన్వాడి సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యా జీవితానికి శుభారంభం చేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాంలను అందజేసి అభినందనలు తెలిపారు. చిన్నారులు చిరునవ్వులతో యూనిఫాంలు స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లల జీవితంలో అక్షరాభ్యాసం ఎంతో పవిత్రమైన ఘట్టమని, చిన్న వయస్సులోనే విద్యపై ఆసక్తి పెంపొందితే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది వంటివని చెప్పారు. చిన్నారులకు పోషకాహారం, ప్రాథమిక విద్య, పరిశుభ్రత అలవాట్లు కల్పించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రాలకు పంపించి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్ సుకన్య మాట్లాడుతూ, అక్షరాభ్యాసం ద్వారా చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. యూనిఫాంల పంపిణీతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, విద్యపై మరింత మక్కువ ఏర్పడుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రానికి గ్రామ పంచాయతీ నుంచి లభిస్తున్న సహకారానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా, గ్రామ పెద్దలు, మహిళలు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసి వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. క్యాసంపల్లి తండా గ్రామంలో నిర్వహించిన అక్షరాభ్యాసం, యూనిఫాంల పంపిణీ కార్యక్రమం చిన్నారుల్లో విద్యపై కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, విద్యా ప్రాధాన్యతను సమాజానికి మరోసారి చాటి చెప్పిందని పలువురు కొనియాడారు.

# జిల్లాకే ఆదర్శంగా భూంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

- ప్రీ-ప్రైమరీ తరగతి ప్రారంభం -- విద్యార్థులకు ఉచిత
- పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల పంపిణీ
- అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ గైని శ్రీనివాస్
- ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడమే లక్ష్యం



**కామారెడ్డి రూరల్ జూన్ 17 (ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లాకే ఆదర్శవంతమైన విద్యాలయంగా నిలిచేలా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ తరగతిని ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అలాగే ప్రభుత్వం అందజేసిన ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నోటుపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.కార్యక్రమానికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కొత్తగా పాఠశాలలో చేరిన చిన్నారులకు పూలతో, బెలూన్లతో స్వాగతం పలికి విద్యాభ్యాసానికి శుభారంభం కల్పించారు. పాఠశాల ప్రాంగణం చిన్నారుల కేరింతలతో సందడిగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా నగరాల్లోని విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని, అందుకోసం గ్రామ పంచాయతీ అన్ని విధాలా సహకరిస్తుందని అన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రీ-ప్రైమరీ విద్య చిన్నారుల మానసిక, శారీరక, సామాజిక వికాసానికి ఎంతో కీలకమని పేర్కొంటూ, చిన్న వయస్సులోనే మంచి విద్యా వాతావరణం కల్పించడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు పూర్తి విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరమల్లు మురళి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠ్యాంశాలతో పాటు విలువల విద్య, క్రమశిక్షణ, పరిశుభ్రత, సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో పనిచేస్తున్నారని వివరించారు. పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు వంటి సంక్షేమ పథకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థుల హాజరు పెంపొందించేందుకు గ్రామస్థుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దానే రాజయ్య, పంచాయతీ కార్యదర్శి సునంద, ప్రధానోపాధ్యాయులు వీరమల్లు మురళి, ఉపాధ్యాయులు జి. సువర్ణ, ఎస్. నవీన కుమారి, ఎం. నాగ సుష్మ, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ నిర్మల, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు భూంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. గ్రామ పంచాయతీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయడం వల్ల ఈ పాఠశాల జిల్లాకే ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సీసీఐ అమ్మకానికి కుట్ర



**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో సీసీఐ సిమెంట్ పరిశ్రమ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన కమిటీ అనేక సందర్భాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీఐ పునఃప్రారంభ విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో "హలో యువత చలో సీసీఐ పరిశ్రమ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. పరిశ్రమను అమ్మేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నామని మండిపడ్డారు.

### కుట్రతోనే నిర్లక్ష్యం

నల్లజెండాలతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి సీసీఐ పరిశ్రమ వరకు యువత, నాయకులు భారీగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీసీఐ పరిశ్రమ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఈ కార్యక్రమం కొనసాగింది. పరిశ్రమలో స్క్రాప్‌గా మార్చిన ప్రాంతాలను మాజీ మంత్రి జోగు రామన్న, సీసీఐ సాధన కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కళ్లముందే యువత ఆశలు చెదిరిపోతుంటే అండగా నిలవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వలాభాల కోసం పరిశ్రమను తుక్కుగా మారుస్తున్నాయని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లా పరిశ్రమలు లేని వెనుకబడిన జిల్లాగా ఉందని,సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభమైతే వేలాది మంది యువతీ యువకులకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని రామన్న పేర్కొన్నారు. కేంద్ర నాయకులు బహిరంగ సభల్లో ఇచ్చిన హామీలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్క్రాప్ టెండర్ల వ్యవహారంపై తాము ప్రశ్నించినప్పటికీ ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతుండగా, వందేళ్లకు సరిపడా ముడి సరుకు ఉన్నప్పటికీ పరిశ్రమ పునఃప్రారంభానికి ఒత్తిడి తేవడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చర్చలు

సీసీఐ అమ్మకాన్ని ప్రోత్సహించడం ద్వారా యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడం తగదన్నారు. రానున్న రోజుల్లో ఆదిలాబాద్ ప్రజలు దీనిపై గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో కూడా ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. సాధన కమిటీ సభ్యులతో కలిసి కేంద్ర మంత్రులను కలిసి సీసీఐ పునఃప్రారంభం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తామని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి కే.టి.రామారావు ఆధ్వర్యంలో సీసీఐ పునఃప్రారంభానికి చర్యలు తీసుకున్నామని రామన్న పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల పక్షాన నిలవాలని కోరారు. సీసీఐ పరిశ్రమ అమ్మకం, స్క్రాప్ టెండర్ల పేరుతో జరుగుతున్న కుట్రలను సీసీఐ సాధన కమిటీతో కలిసి అడ్డుకుంటామని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు.

# రైతు భీమా ఎగ్గొటేందుకు కుట్ర



**హైదరాబాద్ :** తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు.మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

### అవినీతిపై సమాధానం చెప్పలేరా

తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా జగిత్యాల-ధర్మపురి పొలిటికల్ సర్కిల్స్‌లో హీట్ ఒక్కసారిగా పెరిగింది. కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమపై వస్తున్న అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పలేక, లక్ష్మణ్ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారంటూ మండిపడ్డారు.ధర్మపురి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని కొప్పుల ఈశ్వర్ నేరుగా ఆరోపించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని ఇసుక రీచ్‌లు మాయమైపోతున్నాయన్నది పచ్చి నిజం కాదా అంటూ ఆయన నిలదీశారు. ప్రజా సమస్యలను, ఈ అవినీతి లెక్కలను పక్కదారి పట్టించడానికి మంత్రి లక్ష్మణ్ కుల రాజకీయం చేస్తున్నారని కొప్పుల మండిపడ్డారు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్‌రావును ఉద్దేశించి 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ మాట్లాడటం ఏ రకమైన రాజకీయ సంస్కృతి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగానే అవినీతిపై మాట్లాడే ధైర్యం, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని కొప్పుల ఈశ్వర్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. అయితే మంత్రి పదవిని వదులుకోవడం అంత సులభం కాదని.. ఎన్నో కష్టాలు పడి, ఎన్నో ప్రయత్నాల తర్వాత ఈసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసేంత ధైర్యం అస్సలు లేదంటూ ఎద్దేవా చేశారు.

## వర్షాలు సంవృద్ధిగా కురవాలని వన దేవతకు ఆదివాసుల పూజలు



**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రాంపూర్‌లో ఆదివాసులు అకాడి పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ సమీపంలోని శివారులో వన దేవతకు సాంప్రదాయ పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పశువులకు కొత్తగా చిగురించిన మేతను తినిపించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని , పంట దిగుబడి రావాలని, మూగజీవాలకు, పశు కాపర్లకు విష జంతువుల నుంచి ఎలాంటి హాని కలుగకుండా రక్షణ కల్పించాలని వన దేవతకు వేడుకున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ కె జంగు పటేల్, దేవారి రూప్ దేవ్, జగ్గేరావు, సీతారాం, దేవ్ రావు, పాండు, దాది రావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలి.. డీఈవో ప్రశాంత్ రెడ్డి



**చిగురుమామిడి :** విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి (డీఈవో) ప్రశాంత్ రెడ్డి అన్నారు. చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట గదులను, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, పాఠ్యపుస్తకాలు, నోట్స్ పంపిణీ, ల్యాబ్, మొదలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలన్నారు. సెల్ఫోన్, సినిమాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయప్రద, ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, సరిత, భాషబత్తిని ఓదెలు కుమార్, తిరుపతి, వేణు, సూర్య ప్రకాష్, పవన్ కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20 తర్వాత వానలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటించింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20-21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2-3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

## తిరుమలలో మా ఇంటి బంగారం టీమ్

**తిరుమల :** స్టార్ హీరోయిన్ సమంత నటించిన 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమైన వేళ, చిత్ర బృందం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకుంది. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో చిత్ర యూనిట్ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.నటి సమంత, ఆమె భర్త, చిత్ర నిర్మాత అయిన రాజ్ నిడిమోరు, దర్శకురాలు నందిని రెడ్డి, నటి-యాంకర్ శ్రీముఖి తదితరులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న చిత్ర బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.నందిని రెడ్డి దర్శకత్వంలో ఫ్యామిలీ యాక్షన్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న (శుక్రవారం) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సినిమా విడుదలకు ఒక్కరోజు ముందు చిత్ర విజయం కోసం స్వామివారిని ప్రార్థించినట్లు చిత్ర బృందం తెలిపింది. ఇప్పటికే ఈ సినిమా ట్రైలర్, ప్రమోషన్లకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.

## సాయికృష్ణ ఘటనకు జనసేనకు సంబంధం లేదు


**విజయవాడ :** కృష్ణలంకకు చెందిన గాదే సాయికృష్ణ విషయములో జరిగిన సంఘటనకు జనసేన పార్టీకి ఎటువంటి సంబంధమూ లేదని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు స్పష్టం చేసారు. ఈ విషయంపై వైఎస్ఆర్సిపి కావాలనే రాజకీయం చేస్తుంది. రాష్ట్రంలో ఏది జరిగిన అది పవన్ కళ్యాణ్ గారికి మరియు జనసేన పార్టీకి ఆపాదించి మాట్లాడటం మరియు కులం పేరుతో నీచ రాజకీయాలు చేయడం వైసిపి మానుకోవాలి.




## దేశ విభజన నేపథ్యంలో సన్నీ డియోల్ 'బట్వారా 1947'.. ఆసక్తికరంగా టీజర్!

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా 'బట్వారా 1947' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే భావోద్వేగభరిత చిత్రంగా ఈ చిత్రం రాబోతున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం. ఈ చిత్రంలో సన్నీ డియోల్ సరసన సీనియర్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింతా నటిస్తుండగా, శబానా అజ్మీ, అలీ ఫజల్, కరణ్ డియోల్, కనికా కపూర్, సర్గమ్ సింగ్, ఖుషీ హజారే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ గ్రహీత ఎ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు.

## 'పెద్ది' రీలోడెడ్.. 5 నిమిషాల కొత్త సీన్లతో థియేటర్లలోకి రామ్ చరణ్ స్పోర్ట్స్ డ్రామా!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న 'పెద్ది' సినిమాకు సంబంధించి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ఇప్పుడు సరికొత్త 'రీలోడెడ్ వెర్షన్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దాదాపు 5 నిమిషాల 56 సెకన్ల నిడివి గల అదనపు దృశ్యాలను జోడించి నేటి నుంచి థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ కొత్త ఫుటేజ్‌లో కథానాయిక జాన్వీ కపూర్‌కు సంబంధించిన ఎమోషనల్ సీన్స్‌తో పాటు, సీనియర్ నటుడు జగపతి బాబు నటించిన కీలకమైన సన్నివేశం కూడా ఉండటం విశేషం. ఈ అదనపు ఐదున్నర నిమిషాల సీన్స్ సినిమా ఎమోషన్‌ను, డ్రామాను మరో స్థాయికి తీసుకెళ్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే థియేటర్లలో సందడి చేస్తున్న 'పెద్ది'కి ఈ రీలోడెడ్ వెర్షన్ మరింత బూస్ట్ ఇస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ వంటి పాన్ ఇండియా తారాగణం కీలక పాత్రల్లో మెరిశారు. ఏఆర్ రెహమాన్ సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ సినిమాకు ప్రధాన బలంగా నిలిచాయి. ఇప్పటికే మాస్, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న 'పెద్ది'.. కొత్త సీన్ల జోడింపుతో బాక్సాఫీస్ వద్ద మరిన్ని రికార్డులు బద్దలు కొడుతుందా అనేది ఆసక్తిగా మారింది. థియేటర్లలో 'పెద్ది' రీలోడెడ్ వెర్షన్‌ను మిస్ అవ్వొద్దని చిత్రయూనిట్ మెగా ఫ్యాన్స్‌కు పిలుపునిచ్చింది.

## కాజల్ అగర్వాల్ 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ విడుదల.!

బాలీవుడ్ నటులు కాజల్ అగర్వాల్, శ్రేయాస్ తల్పడే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా సోషియో నేషనల్ డ్రామా 'ది ఇండియా స్టోరీ' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. జీ స్టూడియోస్ సమర్పణలో ఎంఐజీ ప్రొడక్షన్స్ ఙ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చెత్తన్ డీకే దర్శకత్వం వహిస్తుండగా, సాగర్ బి. షిండే కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సుమిత్ బగడే, అనితా జాదవ్, వినాయక్ సైదానీ, కల్పేష్ షా, దేవయాని ఖోరటే, ప్రేమ్ జోషి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా ఉన్నారు. దేశంలో తీవ్రమవుతున్న ఆహార కల్తీ, వ్యవసాయంలో రసాయనాలు, పురుగుమందుల మితిమీరిన వాడకం వెనుక ఉన్న కుంభకోణాల చుట్టూ ఈ చిత్ర కథ సాగనుంది. బాంబే హైకోర్టు నేపథ్యంలో గ్రిప్పింగ్ కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో, శ్రేయాస్ తల్పడే ఆందోళనలో ఉన్న తండ్రి పాత్రలో కనిపించనున్నారు. జీ స్టూడియోస్ ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్న 'ది ఇండియా స్టోరీ' 2026 జూలై 24న హిందీ, తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది.





## విక్టరీ వెంకటేష్, కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్: గ్రాండ్‌గా ప్రారంభమైన పూజా కార్యక్రమాలు!

టాలీవుడ్‌లో మరో భారీ మల్టీస్టారర్ చిత్రానికి అధికారికంగా శ్రీకారం చుట్టుకుంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా తెరకెక్కబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ పూజా కార్యక్రమాలు ఈరోజు హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు దిగ్గజ దర్శకుడు రాఘవేంద్రరావుతో పాటు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తదితరులు విచ్చేసి సందడి చేశారు. ఇక ఈ సినిమాలో నటించబోయే కథానాయికలకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌లో వెంకీ మామకు జోడీగా నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ నటిస్తోండగా.. నందమూరి హీరో కళ్యాణ్ రామ్ సరసన టాలెంటెడ్ బ్యూటీ కృతి శెట్టి సందడి చేయనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామ్యం వహిస్తున్నాయి. అనిల్ రావిపూడికి బాగా కలిసివచ్చిన సంక్రాంతి సీజన్‌నే ఈ సినిమాకు కూడా లాక్ చేశారు. 2027 సంక్రాంతి కానుకగా ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. దగ్గుబాటి మరియు నందమూరి వంశాల హీరోలు కలిసి నటిస్తుండటంతో, అనిల్ రావిపూడి మార్క్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై అటు అభిమానుల్లో, ఇటు సాధారణ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

## కోలీవుడ్‌లో ఫెస్టివల్ ఫైట్.. దీపావళికి తలపడుతున్న రజనీకాంత్, ధనుష్!

కోలీవుడ్‌లో ఈ ఏడాది దీపావళి పండుగకు బాక్సాఫీస్ దగ్గర మరోసారి భారీ వార్‌కు రంగం సిద్ధమవుతోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఇప్పటికే 90 శాతం షూటింగ్ పూర్తి చేసుకుని చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్, శాటిలైట్ రైట్స్ కోసం దిగ్గజ ఓటీటీ సంస్థల మధ్య పోటీ నెలకొనగా, డీల్ దాదాపు ఫైనల్ స్టేజ్‌లో ఉంది. అంతేకాదు, ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో సందడి చేయనున్నాడు. వచ్చే వారం నుంచి హృతిక్ పార్ట్ షూటింగ్‌ను ప్లాన్ చేశారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 'జైలర్ 2'ను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది. ఇదిలా ఉంటే నటుడు ధనుష్ కూడా అదే దీపావళి రేసులోకి దిగేందుకు సిద్ధమవుతున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ధనుష్ కెరీర్‌లో 55వ చిత్రంగా 'అమరన్' ఫేమ్ రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్ర పోషిస్తుండగా, స్టార్ హీరోయిన్లు సాయి పల్లవి, శ్రీలీల కథానాయికలుగా నటిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్లో భారీ తారాగణంతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కూడా దీపావళికే రిలీజ్ చేసే యోచనలో నిర్మాతలు ఉన్నారు. ప్రస్తుతం రెండు టీమ్స్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, చివరి షెడ్యూల్ షూటింగ్స్‌తో బిజీగా ఉన్నాయి. ఒకవైపు రజనీకాంత్ క్రేజ్, మరోవైపు ధనుష్ కంటెంట్.. దీంతో ఈ దీపావళికి కోలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఖాయమని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. మరి ఈ క్లాష్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967